జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







గురువారం, డిసెంబర్ 25, 2025 పేజీలు: 7

# గ్రామాలకు సీఎం వరాల జల్లు

- నారాయణపేట జిల్లా కోస్గిలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి హాజరైన సీఎం
- నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తా
- కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వెల్లడి



**నారాయణపేట (ప్రజాజ్యోతి)**
నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు(స్పెషల్ డెవలప్?మెంట్ ఫండ్స్?) కేటాయిస్తామని ప్రకటించారు.శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచిలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక

- మిగతా 2లో..

# కరుణ.. ప్రేమల కలయిక క్రిస్మస్

-క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలి
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

2 లో





# ప్రజా సేవల్లో పారదర్శకత

కోయిలకొండలో కార్యాలయాల పనితీరును సమీక్షించిన కలెక్టర్ విజయేందిర

మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం కోయిలకొండ మండలంలో పలు విభాగాల పనితీరును నేరుగా పరిశీలించారు. ముందుగా తహసీల్దార్



- మిగతా 2లో..

# గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులైన తెస్తా

తక్షణమే అంచనాల నివేదిక వేసి ఇవ్వండి
నర్వలో నూతన సర్పంచుల సన్మాన మహాసభలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

2 లో



# గ్రామాలకు సీఎం వరాల జల్లు

**అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.**

**కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**

కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడించారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు.
దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వివరించారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందించారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి తన సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచానన్నారు.

'ఎన్నికలు ముగిశాయి, ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు"అని సీఎం అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులైన తెస్తా

**నర్వ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

ఈ ఒక్క గ్రామాన్ని దత్తత తీసుకోవడం కాదు నర్వ మండలాన్ని దత్తత తీసుకున్నాను అభివృద్ధి పనులకు కోట్ల నిధుల అంచనాలను వేసి తక్షణమే నివేదిక నాకు సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర క్రీడ. పశుసంవర్ధక, శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు, బుధవారం నర్వ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ టి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన, నూతన గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యుల సన్మానం కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి కీలక బాధ్యత గల వ్యక్తి సర్పంచి అన్నారు, ప్రజాధనాన్ని ఖర్చు చేయడానికి రాష్ట్రపతికి, ఆ రెండవది గ్రామ సర్పంచ్లకు మాత్రమే చెక్కుమిన సంతకాల చేసి నిధులను గ్రామాభివృద్ధి ల కోసం ఖర్చు చేయడానికి హక్కులు గల వ్యక్తులు వీరేనన్నారు, రాజకీయాలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధికి అందరు సమిష్టిగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు , ఇంతవరకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఇప్పటికే మండలానికి 3 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు,మరొక నాలుగు వేల ఇండ్లను కూడా మంజూరు చేయటానికి నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబం కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకోవడానికి ముందుకు రావాలని ఆయన తెలిపారు, గ్రామాలలో ఇందిరమ్మండ్ల నిర్మాణానికి సర్పంచులు పనులను వేగవంతంగా జరిపించాలని సూచించారు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ, అధికారులకు సహకరించాలని సూచించారు, అంతకంటే ముందు నర్వ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ హనుమంత రెడ్డిని, ఉప సర్పంచ్ దండు అజయ్లను, వార్డు సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు, అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్లను గ్రామపంచాయతీ కార్యాలయములోని వారి కుర్చీలలో మంత్రి కూర్చోబెట్టారు, ఈ కుర్చీ పై కూర్చోవడం కాదు బాధ్యతాయుతంగా, గ్రామ ప్రజలకు పనులు చేస్తూ గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఇంతవరకు మండలానికి ఉన్నటువంటి ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బిచ్చారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగ నగర్ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, జగదభిరామిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, వివేకవర్ధన్, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, రెడ్డి, శరణప్ప, పి హనుమంత రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, టిఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, సుధీర్, మంత్రిగారికి మర్యాద ఒకంగా శాలువాలతో సన్మానించారు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## యేసయ్య పుట్టినరోజు క్రిస్మస్ వేడుకల్లో మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ క్రిస్టియన్ భవన నిర్మాణం కొరకు సాంస్కృతిక శాఖ నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి క ృష్ణా?రావు క్రిస్టియన్లకు హామీ ఇచ్చారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా కొల్లాపూర్ లోని మహబూబ్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం నిర్వహించిన క్రిస్టియన్ ప్రేమ విందు కార్యక్రమంలో మంత్రి జూపల్లి క ృష్ణా?రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వివిధ గ్రామాల యేసయ్య వారసులు యేసయ్య పుట్టినరోజు క్రిస్మస్ పండుగ సందర్భంగా కేకును కట్ చేయడానికి అగ్గిపెట్టె కొరకు వెతుకులాడుతుండగా అగ్గిపెట్టె దొరకనందుకు మంత్రి సంతోషం వ్యక్తం చేశారు ఎందుకంటే అగ్గి పెట్టె ఉంటే బీడీలు సిగరెట్లు తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడమే కాకుండా పర్యావరణాన్ని కలుషితం చేస్తారని అగ్గిపెట్టె దొరకక పోవడం తన సంతోషంగా ఉన్నదని మంత్రి జూపల్లి క ృష్ణా?రావు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ కు తహసీల్దార్ కు అలాగే పిజి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మార్క్ పాలోనియస్సుకు తదితర పాస్టర్లకు క్రిస్టియన్ పెద్దలకు మంత్రి జూపల్లి క ృష్ణా?రావు కేకును తినిపించే వారికి క్రిస్మస్ శుభాకాంక్షలను ముందుగా తెలియజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొల్లాపూర్ లో క్రిస్టియన్ భవన నిర్మాణం కొరకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తన శాఖ నిధుల నుండి 25 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నానని క్రిస్టియన్లకు తెలియజేశారు.ఆ ఏసుప్రభు అందరి జీవితాలను శాంతి సంతోషాలను కలుగజేయాలని సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు మంత్రి జూపల్లి క ృష్ణా?రావు ముందస్తు గా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## జటప్రోలు బ్రిడ్జి స్థితిలో వ్యవస్థకు గురి

### ప్రజలకు వాహనాలకు రాకపోకలకు భయాందోళనకు గురి

**కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**



పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం చివరిలో ఉన్న బ్రిడ్జి స్థితుల వ్యవస్థకు గురి అవుతున్నది బ్రిడ్జికి సైడ్ వాళ్ళు పగిలిపోయాయి బ్రిడ్జి పైన వెళ్లేటప్పుడు ప్రజలు వాహనాలు భయాందోళనకు గురవుతున్నారు. సముద్ర సెంటర్లో బ్రిడ్జి అటువైపు ఇటువైపు రెండు వైపులా సముద్రము కనబడుతుంది అందువలన దీనిని ప్రభుత్వము స్పందించి కొత్త బ్రిడ్జిని మంజూరు చేయగలరని జటప్రోలు గ్రామ వాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. రోజురోజుకు బ్రిడ్జికి నాణ్యత కడ్డీలు కంకర తేలుతూ ఉన్నాయి కాబట్టి ఈ బ్రిడ్జి ఎప్పుడు ఏ క్షణాన కూలిపోతున్న భయంధాలనుతో వారి చేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రజలు బ్రిడ్జిని దాటుతున్నారు. టెంపరేచర్ గా మైనర్ రిపేర్లు చేస్తున్నారు తప్ప బ్రిడ్జిని కొత్తగా నిర్మించాలని జటప్రోలు గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

# కరుణ.. ప్రేమల కలయిక క్రిస్మస్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన ప్రత్యేకంగా
శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు క్రిస్మస్‌ను ఎంతో పవిత్రమైన పండుగగా భావిస్తారని, యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆయన ఆశించారు.
క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సేవల్లో పారదర్శకత

కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

మీ%–-%సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు సక్రమంగా జరుగుతున్నాయా, ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో అనవసర ఆలస్యం జరుగుతుందా అనే అంశాలపై అధికారులతో వివరాలు కోరారు. కార్యాలయానికి వచ్చిన రైతులు, విద్యార్థులు, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులను కార్యాలయాలకు పిలిపించకూడదని, వారి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆదాయం, కుల ధ ృవీకరణలకు సంబంధించిన దరఖాస్తులపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించి, అర్హులైన వారికి ధ ృవపత్రాలు సమయానికి అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా మరియు వేగంగా అందించే బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.
తరువాత ఆమె కోయిలకొండ మండల కేంద్రంలోని అగ్రో రైతు సేవా కేంద్రంలో ఎరువుల బుకింగ్ యాప్ (యూరియా) ద్వారా జరుగుతున్న కొనుగోలు మరియు పంపిణీ విధానాన్ని పరిశీలించారు. యూరియా బుకింగ్ ప్రక్రియను స్వయంగా సమీక్షించి, రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ ు మొబైల్ నంబర్ మార్పు అవసరం ఉన్న రైతులు తమ క్లస్టర్‌కు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వివరాలు సవరించుకోవచ్చని తెలిపారు.
సమీక్షా కార్యక్రమాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.


# మల్దకల్ మండలంలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు



**మల్దకల్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్):**
జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో గొర్రెలు,మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని డిసెంబర్ 22 నుంచి 31వరకు నిర్వహిస్తున్నట్లు పశువైద్య శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్య సిబ్బందిని నాలుగు బ ృందాలుగా ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో నట్టల నివారణ మందులు త్రాగిస్తున్నారు.బుధవారం మల్దకల్ మండలంలోని అమరవాయి,పెద్దొడ్డి గ్రామాలలో నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు.అమరవాయి గ్రామంలో సర్పంచ్ టీ.క ృషా?రెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి సమక్షంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు.ఈ సందరరేగా పశు వైద్యాధికారి డా.ఉష మాట్లాడుతూ,నట్టల నివారణ మందుల వలన అంతర, బాహ్య పరాన్నజీవులు నశించి శరీర బరువు పెరుగుతుందని తెలిపారు.రోగనిరోధక శక్తి పెరిగి రక్తహీనత తగ్గడంతో పాటు మరణాల శాతం నియంత్రణలోకి వస్తుందని చెప్పారు.మాంసం ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 3000 గొర్రెలు,550 మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించినట్లు అధికారులు తెలిపారు.మండలంలోని గొర్రెలు,మేకల పెంపకదారులందరూ ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమరవాయి సర్పంచ్ టీ.క ృషా?రెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,పశు వైద్యాధికారి డా.ఉషతో పాటు సిబ్బంది రాజేంద్ర,యుగేందర్ రెడ్డి,రామాంజనేయులు, మధు,గోపాలమిత్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

# చిన్నమారూర్ గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌ని సన్మానించిన బిజెపి నాయకులు

**-బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్**
**-నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి**
**-చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**



**చిన్నంబావి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామ నూతన సర్పంచు, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల పాలకవర్గాన్ని కలిసిన బిజెపి నాయకులు, ఈ నెల 17 న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ గా పింజారి భాష, మరియు వార్డు మెంబరులను గెలిసిన వారిని కలసి శాలువతో సన్మానం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ధారా సింగ్, నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గోపి నాయుడు, చిన్నమారు గ్రామంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచు మద్దూరి శంకరు మరియు ఉపసర్పంచ్ పింజరి భాషను కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. బిజెపి నాయకులు ధారాసింగ్, జగ్గారి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజలు నీపై నమ్మకంతో మీకు ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేసి ప్రజల కోరిక మేరకు ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా, ప్రజలతో కలిసిమెలిసి మమేకంతో పార్టీలకు అతీతంగా ముందుకు పోవాలని సూచనలు చేశారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు మంచి వ్యక్తులను చూసుకొని పార్టీలకు అతీతంగాఎంపిక చేసుకుంటారని ఈ సందరరేగా అన్నారు. గ్రామంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకు సాగాలని మరియు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి, గూడెపు శివారెడ్డి బోయ తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, గుండ వెంకటస్వామి, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, పింజరి షాలు, పింజరి ఖలీల్, పింజరి మహమూద్, పోగుల కురుమయ్య, మద్దెల సుభాష్, మద్దూరి రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మన్ననలతో గెలుపొందిన వారికి మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానం





**కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**
రామాపురం 100 పడకల ఆసుపత్రికి దగ్గరలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం ఆఫీస్ ఆవరణలో కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్లకు ఉప సర్పంచులకు వార్డు మెంబర్లకు.బుధవారం ఉదయం 10 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో సన్మాన%శీ% వివిధ గ్రామాలలోకాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు మరియు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్ లందరికీ అభినందనలు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి క ృషా?రావు నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సచివాలయ పాలకమండలి నాయకత్వానికి సన్మాన కార్యక్రమం తలపెట్టినారు. కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు ఉపసర్పంచులు మరియు వార్డు మెంబర్లు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు. అందరికీ శాలువాలతో మంత్రి జూపల్లి క ృషా?రావు సన్మానించారు.



# అడ్డాకుల గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిపిఓ



**అడ్డాకుల. డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
జిల్లా పంచాయతీ అధికారి నిఖిల శ్రీ బుధవారం అడ్డాకుల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులు పరిశీలించి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిపిఓ నిఖిల శ్రీని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దశరథరెడ్డి పూల బొకేతో సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల విజయ మోహన్ రెడ్డి, షఫీ అహ్మద్, శేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేగనాథ్, బుచ్చన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణి



**అడ్డాకుల. డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను మంగళవారం అడ్డాకుల సర్పంచ్ దశరథ్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ మధుసూదన్ మండల కేంద్రంలోని గొర్రెలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, అడ్డాకుల యాదవ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్, వెటర్నరీ సిబ్బంది, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**అడ్డాకుల. డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి )**
క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని చర్చిలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి చర్చికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థ-చట్టాలపై మహిళలకు అవగాహన

**దామరగిద్ద డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల కేంద్రంలో న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవల వాలంటీర్ సంతోషమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు భూ వివాదాలు దాంపత్య సమస్యలు తదితర అంశాలపై బాధితులు న్యాయ సేవల సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకొచ్చాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. సమాజంలో ఆడ%--%మగ సమానమని వరకట్న వేధింపులు గృహ హింస వంటి సమస్యలతో బాధపడేవారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. అటువంటి సమస్యలకు చట్టపరమైన పరిష్కార మార్గాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు ఘోరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అక్షరాస్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ విద్యావంతురాలిగా ఎదగాలని కనీసం పత్రికలు చదివి సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇందుకోసం



ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఓపెన్ స్కూల్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవల వాలంటీర్ సంతోషమ్మతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
క్రైస్తవ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని, బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.కల్వకుర్తి ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని క్రైస్తవుల సంక్షేమ పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఏసుక్రీస్తు శాంతి స్వరూపుడని, కరుణామయుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని.. ఆయన మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఏసు ప్రభును కీర్తిస్తూ ప్రార్థనలు చేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ



సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, నిర్వాహకులు స్టీవెన్ సన్, జోహాన్న విల్సన్, రవి ,నందు, పాస్టర్స్ జేబి రాజు, జాన్ రామస్వామి, ప్రసాద్, తిమోతి, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజానికి రక్షణ కవచంగా సీఎం రేవంత్ రెడ్డి

### శామ్యూల్ దాసరి ప్రశంస
### - సమాధుల తోటల కేటాయింపు, రక్షణ చట్టంపై హామీ ၊ క్రిస్మస్ వేడుకలపై ప్రత్యేక దృష్టి

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
క్రైస్తవ సమాజం సంక్షేమం, భద్రత, సామాజిక రక్షణ కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దైవ సేవకుల సహవాసము ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్ క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్ ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో క్రైస్తవ సమాజానికి ముఖ్యమంత్రి అందిస్తున్న అండకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి కి తమ సంఘం తరఫున పలు వినతులు సమర్పించామని, వాటిలో ముఖ్యమైన క్రైస్తవుల రక్షణ చట్టంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. "క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా ၊ క్రైస్తవుల భద్రతకు చట్టసభల్లో ప్రత్యేక చట్టం తీసుకు రావడం అభినందనీయం" అని ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా సమాధుల తోటల భూముల కేటాయింపుకు ముఖ్యమంత్రి అంగీకరించడం క్రైస్తవ సమాజానికి పెద్ద ఉపశమనం కలిగించిందని అన్నారు. అవసరమున్న ప్రాంతాల్లో సమాధుల తోటలను ఏర్పాటు చేయాలని సూచించారు.
క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ తీసుకున్న చర్యలను శామ్యూల్ ప్రశంసించారు. రాష్ట్రంలోని 7 వేలకుపైగా చర్చిలకు రూ. 30 వేల చొప్పున అలంకరణ నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమన్నారు."ప్రార్థనా మందిరాలు, సేవకులు, క్రైస్తవ కుటుంబాల భద్రత పట్ల ప్రభుత్వం నిరంతరం శ్రద్ధ చూపుతుండడం ఆనందదాయకం" అని శామ్యూల్ అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, దాసరి సుందర్, పి.ఏ. దేవదాస్, జాన్, డి.ఆర్.వి. ప్రసాద్ రావు, కేటీ బెంజమెన్, ప్రేమ్‌రాజ్, ప్రవీణ్ తోక, డాక్టర్ కాంతి కిరణ్ చాగంటి తదితర నాయకులు 14 నియోజకవర్గాల క్రైస్తవ పెద్దలు, యువకులు, శ్రేయోభిలాషులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



# చిన్న మారూర్ సర్పంచి మద్దూరి శంకర్ కి ఘన సన్మానం



**చిన్నంబావి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా మద్దూరి శంకర్ గెలుపొందగా పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ భర్త, కేతాఫగ, లక్ష్మయ్య యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేతాపాగ, లక్ష్మయ్య మాట్లాడుతూ స్నేహశీల. రైతు అయిన మద్దూరి శంకర్ గారు మరియు చిన్న మారు గ్రామంలో ఎంతోమందికి సేవ చేశారని ఇప్పుడు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సర్పంచిగా గెలుపొందడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతాపాగలక్ష్మయ్య. కే శివన్న కె ఎల్లయ్య బోల్లీ శశికుమార్ కే నవీన్ కుమార్ కే శివ పాల్గొన్నారు

# వికలాంగులే శక్తి కేంద్రాలు ధైర్యంతో ముందుకు సాగాలి

### - అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో ఎంపీడీఓ సాయి లక్ష్మి పిలుపు



**దామరగిద్ద డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో డిసెంబర్ 3న నిర్వహించాల్సిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కలెక్టర్ డీఆర్‌డీఓ ఆదేశాల మేరకు ఈ బుధవారం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగులు ఎప్పుడూ మనోధైర్యంతో ముందుకు సాగాలని ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మవిశ్వాసం ధైర్యమే వికలాంగుల అభివృద్ధికి ప్రధాన ఆయుధాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి ఉపసర్పంచ్ సత్యనారాయణ డీపీఎం గోవింద్ ఏపీఎం ఆంజనేయ మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు గజలప్ప సీసీలు వివిధ వికలాంగుల సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

**వెల్దండ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 24:**
వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో గొర్రెలు,మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్య సిబ్బంది పెద్దాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనుష క ృష?, ఉపసర్పంచ్ చెన్నోజు ప్రసాద్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల క ృష? ల సమక్షంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ సందఠరేగా పశు వైద్యాధికారి డా శ్యాంసుందర్ మాట్లాడుతూ, నట్టల నివారణ మందుల వలన అంతర, బాహ్య పరాన్నజీవులు నశించి శరీర బరువు పెరుగుతుందని తెలిపారు. రోగనిరోధక శక్తి పెరిగి రక్తహీనత తగ్గడంతో పాటు మరణాల శాతం నియంత్రణలోకి వస్తుందని చెప్పారు. మాంసం ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మల్లేష్ యాదవ్, శ్రీధర్ ప్రసాద్, నిరంజన్, రమేష్, తిరుపతి అంజయ్య, నాయకులు అనిల్,మల్లయ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్క తమ్ముడు ని సన్మానించిన పెద్దాపూర్ గౌడ సంఘం

**వెల్దండ (ప్రజా జ్యోతి )డిసెంబర్ 24:**
వెల్దండ మండల పరిధిలోని, పెద్దా పూర్ గౌడ, సంఘం ఆధ్వర్యంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్, అక్క తమ్ముడు వివరాల్లోకి వెళితే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా వెల్దండ మండలంలో సర్పంచ్‌గా అక్క, మట్ట యాదమ్మ, గెలుపొందారు. తమ్ముడు ప్రసాద్ బొల్లంపల్లి నుంచి సర్పంచ్ గా గెలుపొందారు, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన అక్క తమ్ముడుని పెద్దాపూర్ గౌడ సంఘం, ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. వెల్దండ మండల కేంద్రంలో ఒకే కుటుంబంలో ఇద్దరు సర్పంచులు కావడం చాలా అరుదుగా జరుగుతుంటాయి. అదేవిధంగా వెల్దండ మండల కేంద్రంలోని ప్రజలు ఒకే కుటుంబంలో ఇద్దరు సర్పంచ్,లు కావడం హర్ష వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్మ గోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కొమ్మగొని శేఖర్ గౌడ్,



కొమ్ము గొని వెంకట్ గౌడ్, సెక్రటరీ మరియు డైరెక్టర్ కొమ్ముగొని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో బోనస్, ఎంఎస్పీ చెల్లింపులు వేగవంతం

**వరి కొనుగోళ్లపై కలెక్టర్ విజయేందిర సమీక్ష**
**– ట్యాబ్ ఎంట్రీలను 3 రోజుల్లో పూర్తి చేయాలి**
**సిఎంఅర్ డెలివరీలపై మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఖరీఫ్ 2025%-%26 సీజన్‌లో కొనసాగుతున్న వరి కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత ప్రొక్యూరింగ్ ఏజెన్సీలు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లుల్లో వరి అన్‌లోడింగ్ స్థితి, ఎంఎస్పీ చెల్లింపులు, ట్యాబ్ ఎంట్రీలు, నమోదు, బోనస్ చెల్లింపుల పురోగతి, అలాగే రబీ 2024%-%25కు సంబంధించిన సిఎం ఆర్ డెలివరీల అమలును కలెక్టర్ సమీక్షించారు.రైతులకు సకాలంలో చెల్లింపులు చేరేలా ట్యాబ్ ఎంట్రీలను తక్షణం వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. కొనుగోళ్లు మరియు ఆన్‌లైన్ ఎంట్రీల మధ్య ఉన్న గ్యాప్‌ను గరిష్ఠంగా మూడు రోజులకు పరిమితం చేయాలని ప్రొక్యూరింగ్ ఏజెన్సీలను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్న నేపథ్యంలో ఎటువంటి ప్రతికూల ఫిర్యాదులు రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పిసి ఎస్ ఎ పి పోర్టల్‌లో అవసరమైన పత్రాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.ఎఫ్సి ఐ గోదాముల్లో తగినంత స్థలం అందుబాటులో ఉన్నందున, పెండింగ్‌లో ఉన్న సిఎం ఆర్ డెలివరీలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమీక్షలో



వెల్లడైన గణాంకాల ప్రకారం ు ఇప్పటివరకు మొత్తం 1,21,577 మెట్రిక్ టన్నుల వరిను 23,451 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన మొత్తం విలువ రూ. 290 కోట్లు కాగా, ఇందులో 20,288 మంది రైతులకు రూ. 251 కోట్లు ఎంఎస్పీగా ఇప్పటికే జమ చేయబడింది. మిగిలిన రూ. 40 కోట్లు కూడా సమీప రోజుల్లో మిగతా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.అలాగే మొత్తం రూ. 32 కోట్ల బోనస్‌లో, ఇప్పటివరకు 7,971 మంది రైతులకు రూ. 21.95 కోట్లు చెల్లించగా, మిగిలిన 4,068 మంది రైతులకు రూ. 10.15 కోట్లు త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమావేశంలో వెల్లడైంది.సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయిలును సన్మానించిన ముఖ్యమంత్రి

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్24:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామ సర్పంచ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచ్ చేసిన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రజలకు నేరుగా సేవలందిస్తున్న సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.



# ఓపెన్ స్కూల్ విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష ఫీజు చెల్లించాలి

**– డిసెంబర్ 26 చివరి తేదీ: కోఆర్డినేటర్ శంబులింగం**



**దామరగిద్ద డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
2025%--%26 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ పరిధిలో ప్రవేశాలు పొందిన పదో తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు తప్పనిసరిగా పరీక్ష ఫీజు చెల్లించాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంబులింగం స్పష్టం చేశారు. దామరగిద్ద మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ జెడ్పీ హైస్కూల్ దామరగిద్దలో ఉన్న ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో ప్రస్తుతం పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులకే హాల్‌టికెట్లు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 26వ తేదీ లోపు ఫీజు చెల్లించాలని సూచించారు. హాల్‌టికెట్‌లు పరీక్ష ఫీజు తదితర పూర్తి వివరాల కోసం విద్యార్థులు తక్షణమే స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంబులింగం సెల్ నంబర్: 94903 22492 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# హ్యాపీ క్రిస్మస్... మేరీ క్రిస్మస్...."

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు...**
**మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

# "మృతుని కుటుంబానికి మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రావు ఆర్థిక సాయం

**చిన్నంబావి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు ఉల్లంగొండ్ల (ఎరుకలి) పెద్ద నరసింహ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు స్పందించారు. ఆయన బుధవారం సర్పంచ్ భర్త కేతపాగ లక్ష్మయ్యకు సమాచారం అందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శింపజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, ఉప సర్పంచ్ మూగి నరేష్, కే లక్ష్మయ్య, సింగరాజుల రవి, కే ఎల్లయ్య, బి శ్రీనివాసులు, కే సురేష్, కే నవీన్‌కుమార్, కే కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.



# క్రిస్మస్ ప్రేమ విందుకు ప్రజలను ఆహ్వానించిన దాసరి ప్రభాకర్

**-నేడు కల్వరి ఎంబి చర్చ్ గ్రౌండ్‌లో వేడుకలు**

**- క్రైస్తవుల గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

క్రైస్తవుల గౌరవార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమం 25 గురు వారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు పట్టణ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు దాసరి ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు.
క్రిస్మస్ ఆరాధన అనంతరం కార్యక్రమం స్థానిక కల్వరి ఎంబి చర్చ్ గ్రౌండ్‌లో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు.
కల్వరి ఎంబి చర్చ్ సీనియర్ పాస్టర్ రెవ. ఎస్. వరప్రసాద్ ముఖ్య ప్రసంగికులుగా పాల్గొననున్నారు.క్రీస్తునందు ప్రేమ, సహోదర భావం, సేవా స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ ప్రేమ విందులో క్రైస్తవ సమాజంతో పాటు పట్టణ ప్రజలంతా భాగస్వామ్యం కావాలని దాసరి ప్రభాకర్ పిలుపునిచ్చారు.



“క్రిస్మస్ ఆరాధన అనంతరం ప్రతి ఒక్కరూ ఈ విందులో పాల్గొని సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలి” అని ఆయన పేర్కొన్నారు.

# జడ్చర్ల కావేరమ్మ పట్టణంలో పట్టపగలే గుప్తనిధుల కోసం తవ్వకాలు??







**జడ్చర్ల, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి**

జడ్చర్ల మున్సిపల్ పట్టణ కేంద్రం కావేరమ్మపేట నడిబొడ్డున గుప్తనిధుల పేరుతో పట్టపగలే జరిగిన అక్రమ తవ్వకాలు స్థానికంగా భీతావహ ఉద్రిక్తతను రేపాయి. రెండో వార్డు పరిధిలోని గచ్చుబావి సమీపంలో తల్లోజు లక్ష్మి ఇంట్లో లోపల నుంచే భూగర్భ తవ్వకాల శబ్దాలు నిరంతరంగా వినిపించడంతో, ముందుగా సాధారణ పనిగా భావించిన ప్రజలు క్రమంగా అనుమానం వ్యక్తం చేయడం ప్రారంభించారు. ఇంటి అంతర్భాగంలో అనుమానాస్పద చలనం కనిపించడంతో, స్థానికులు ఆరా తీయగా ు కొంతమంది వ్యక్తులు గుప్తనిధుల పేరిట లోతైన భూగర్భ తవ్వకాల్లో నిమగ్నమై ఉన్న విషయం బయటపడింది. పట్టణ కేంద్రంలోనే ఇంత దారుణంగా తవ్వకాలు జరగడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. వెంటనే సమాచారం అందుకున్న జడ్చర్ల ఎస్సై ఖాదర్, సిబ్బందితో కలిసి వేగంగా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. పోలీసులు లోపలకు ప్రవేశించగా, ఇప్పటికే పెద్ద గుంత తవ్వబడినదీ, మరింత లోతుకు తవ్వే ప్రయత్నంలో తొమ్మిది మంది వ్యక్తులు నిమగ్నమై ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, మరో వ్యక్తి గోడ దూకి పరారైనట్టు తేల్చారు. పట్టుబడిన వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, వారిని స్టేషన్‌కు తరలించారు.
సీఐ కమలాకర్ స్పష్టంగా హెచ్చరిస్తూ
“గుప్తనిధుల మాయకు లోనై అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టడం చట్టరీత్యా ఘోర నేరం. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి, కఠిన చర్యలు





తప్పవు” అని ప్రకటించారు. ఇళ్ల మధ్యలో, జన సంచారం అధికంగా ఉండే ప్రాంతంలో మధ్యాహ్నం వేళలోనే ఇలా అక్రమ తవ్వకాలు జరగడం పట్ల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. కొంతకాలంగా గుప్తనిధుల పేరుతో ప్రచారంలో ఉన్న అపోహలు, మూఢనమ్మకాలు ఇప్పుడు ప్రమాదకర రూపం దాల్చుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ తవ్వకాల వెనుక నిజమైన ప్రేరణ ఎవరిది? ఎవరైనా గుప్తనిధుల సమాచారాన్ని ప్రేరేపించారా? లేక ఇది కేవలం దురాలోచనతో చేసిన కుట్రపూరిత ప్రయత్నమా? ు అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. స్థలానికి చేరుకున్న కౌన్సిలర్లు బుక్కా మహేష్, చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, అలాగే సీనియర్ నేతలు మాలిక్ శాకీర్, కృష్ణారెడ్డి తదితరులు పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

**వెల్దండ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 24:**

వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో గొర్రెలు,మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్య సిబ్బంది పెద్దాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్
కేశ మల్ల అనుష క ృష?, ఉపసర్పంచ్ చెన్నోజు ప్రసాద్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల క ృష? ల సమక్షంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ సందఠరేగా పశు వైద్యాధికారి డా శ్యాంసుందర్ మాట్లాడుతూ, నట్టల నివారణ మందుల వలన అంతర, బాహ్య పరాన్నజీవులు నశించి శరీర బరువు పెరుగుతుందని తెలిపారు. రోగనిరోధక శక్తి పెరిగి రక్తహీనత తగ్గడంతో పాటు మరణాల శాతం నియంత్రణలోకి వస్తుందని చెప్పారు. మాంసం ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మల్లేష్ యాదవ్, శ్రీధర్ ప్రసాద్, నిరంజన్, రమేష్, తిరుపతి అంజయ్య, నాయకులు అనిల్,మల్లయ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్క తమ్ముడు ని సన్మానించిన పెద్దాపూర్ గౌడ సంఘం



**వెల్దండ (ప్రజా జ్యోతి )డిసెంబర్ 24:**

వెల్దండ మండల పరిధిలోని, పెద్దా పూర్ గౌడ, సంఘం ఆధ్వర్యంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్, అక్క తమ్ముడు వివరాల్లోకి వెళితే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా వెల్దండ మండలంలో సర్పంచ్‌గా అక్క, మట్ట యాదమ్మ, గెలుపొందారు. తమ్ముడు ప్రసాద్ బొల్లంపల్లి నుంచి సర్పంచ్ గా గెలుపొందారు, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన అక్క తమ్ముడుని పెద్దాపూర్ గౌడ సంఘం, ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. వెల్దండ మండల కేంద్రంలో ఒకే కుటుంబంలో ఇద్దరు సర్పంచులు కావడం చాలా అరుదుగా జరుగుతుంటాయి. అదేవిధంగా వెల్దండ మండల కేంద్రంలోని ప్రజలు ఒకే కుటుంబంలో ఇద్దరు సర్పంచ్,లు కావడం హర్ష వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్మ గోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కొమ్మగోని శేఖర్ గౌడ్, కొమ్మ గొని వెంకట్ గౌడ్, సెక్రటరీ మరియు డైరెక్టర్ కొమ్మగొని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచును సన్మానం గూడెపు శివారెడ్డి

**-నూతన సర్పంచ్ మద్దూరి శంకర్‌కు ఘన సన్మానం**

**చిన్నంబావి,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై తమ విశ్వాసాన్ని మరోసారి చాటారు. ఈ ఎన్నికల్లో మద్దూరి శంకర్ గ్రామ సర్పంచ్‌గా, పింజారి భాష ఉప సర్పంచ్‌గా గెలుపొందారు.గెలుపు అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,లను గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గూడెపు కాంతారెడ్డి, గుండె వెంకటస్వామి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ%ౌ%గ్రామ ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వృథా చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించాలని సూచించారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని హితవు పలికారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కార దిశగా కృషి చేయాలని తెలిపారు.గ్రామాల్లో ప్రజలు మంచి వ్యక్తులను గుర్తించి ఓటు వేస్తారని, చిన్నమారూర్ ఫలితమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపే బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గూడెపు కాంతారెడ్డి,బోయ తిరుపతయ్య,మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు,మాజీ సర్పంచ్ మద్దిలేటి.నాయుడు,తీగలపల్లి భాస్కర్ రెడ్డి,పింజారి షాలు, పింజారి ఖలీల్,పింజారి.మహమూద్,పోగుల కురుమయ్య, మద్దెల సుభాష్,మద్దూరి రాజు,పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# చిన్నమారూర్ గ్రామ నూతన సర్పంచు, ఉప సర్పంచ్‌ను సన్మానం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**చిన్నంబావి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో ఈ నెల 17 న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ గా పింజారి భాష, మరియు వార్డు మెంబరులను అధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా గెలిచిన వారందరినీ కలసి ఘనంగా పూలమాలతో శాలువతో సన్మానం చేసిన చిన్నమారుర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, మాట్లాడుతూ ప్రజలు నీపై నమ్మకంతో మీకు ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల కోరిక మేరకు ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి రాగద్వేషాలకు తావు లేకుండా, ప్రజలతో కలిసిమెలిసి మమేకంతో పార్టీలకు అతీతంగా ముందుకు పోవాలని తెలియచేశారు. గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు తీగలపల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు మంచి వ్యక్తులను చూసుకొని పార్టీలకు అతీతంగాఎంపిక చేసుకుంటారని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకు సాగాలని మరియు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి, గూడెపు శివారెడ్డి బోయ తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, గుండ వెంకటస్వామి, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, పింజరి షాలు,



పింజరి ఖలీల్, పింజరి మహమూద్, పోగుల కురుమయ్య, మద్దెల సుభాష్, మద్దూరి రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో బోనస్, ఎంఎస్పీ చెల్లింపులు వేగవంతం

**-వరి కొనుగోళ్లపై కలెక్టర్ విజయేందిర సమీక్ష**
**- ట్యాబ్ ఎంట్రీలను 3 రోజుల్లో పూర్తి చేయాలి**
**సిఎంఆర్ డెలివరీలపై మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఖరీఫ్ 2025%-%26 సీజన్‌లో కొనసాగుతున్న వరి కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత ప్రొక్యూరింగ్ ఏజెన్సీలు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో వరి అన్‌లోడింగ్ స్థితి, ఎంఎస్పీ చెల్లింపులు, ట్యాబ్ ఎంట్రీలు, నమోదు, బోనస్ చెల్లింపుల పురోగతి, అలాగే రబీ 2024%-%25కు సంబంధించిన సిఎం ఆర్ డెలివరీల అమలును కలెక్టర్ సమీక్షించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు చేరేలా ట్యాబ్ ఎంట్రీలను తక్షణం వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. కొనుగోళ్లు మరియు ఆన్‌లైన్ ఎంట్రీల మధ్య ఉన్న గ్యాప్‌ను గరిష్ఠంగా మూడు రోజులకు పరిమితం చేయాలని ప్రొక్యూరింగ్ ఏజెన్సీలను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్న నేపథ్యంలో ఎటువంటి ప్రతికూల ఫిర్యాదులు రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పిసి ఎస్ ఎ పి పోర్టల్‌లో అవసరమైన పత్రాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఎఫ్సి ఐ గోదాముల్లో తగినంత స్థలం అందుబాటులో ఉన్నందున, పెండింగ్‌లో ఉన్న సిఎం ఆర్ డెలివరీలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




సమీక్షలో వెల్లడైన గణాంకాల ప్రకారం ు ఇప్పటివరకు మొత్తం 1,21,577 మెట్రిక్ టన్నుల వరిను 23,451 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన మొత్తం విలువ రూ. 290 కోట్లు కాగా, ఇందులో 20,288 మంది రైతులకు రూ. 251 కోట్లు ఎంఎస్పీగా ఇప్పటికే జమ చేయబడింది. మిగిలిన రూ. 40 కోట్లు కూడా సమీప రోజుల్లో మిగతా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అలాగే మొత్తం రూ. 32 కోట్ల బోనస్‌లో, ఇప్పటివరకు 7,971 మంది రైతులకు రూ. 21.95 కోట్లు చెల్లించగా, మిగిలిన 4,068 మంది రైతులకు రూ. 10.15 కోట్లు త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమావేశంలో వెల్లడైంది. సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్వాల రమేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నియామకం

**కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**


కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు జి. శివ ప్రసాద్ ను పదవి నుంచి తొలగింపు కొల్లాపూర్ జూపల్లి కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టి కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులైన శివ ప్రసాద్ ను ఇటీవల డిసెంబర్ 14 జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశాడని పదవి నుండి తొలగించడం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేకంగా వ్యవహరించి నందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తున్నది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల రమేష్ గౌడ్ మరియు కొల్లాపూర్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జి శివ ప్రసాద్ ని తక్షణమే యువజన కాంగ్రెస్ కొల్లాపూర్ తాలూకా ఓ బి.సి. ఉపాధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం. ఈరోజు నుండి శివప్రసాద్కి కాంగ్రెస్ పార్టీ కి మరియు యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్ష పదవికి ఎలాంటి సంబంధం ఉండదు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి వహీద్ కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అల్వాల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు శివరాజ్ యాదవ్ తాలూకా ప్రధాన కార్యదర్శి ఆకునమోని శేఖర్ యాదవ్, తాలూకా కార్యదర్శి రసూల్ కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు చింతలపల్లి ప్రకాష్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆజాం తదితరులు పాల్గొన్నారు.



# నేడే క్రిస్మస్

**-ముస్తాభైన ఎమ్.బి చర్చ్ -ప్రారంభమైన ప్రత్యేక ప్రార్ధనలు**
**-రద్దిగా మారిన స్థాళ్ళు**

**నాగర్ కర్నూల్ : 24 డిసెంబర్ ప్రజా జ్యోతి**



శాంతి,ప్రేమ,త్యాగనికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్‌పండుగ వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 121 ఏళ్ల చరిత్ర కలిగిన %వీదీ% చర్చ్ విద్యుత్ కాంతులతో ముస్తాబయ్యింది. నాగర్‌కర్నూల్ పట్టణంతో పాటు జిల్లాలోని గ్రామాలలోచర్చ్ లను ముస్తాబు చేయడంతో జిల్లా వ్యాప్తంగాపండుగ వతావరణం నెలకొంది. క్రైస్తవ సోదర,సోదరీ మణులు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు ప్రారంభించారు. పాటలతో దేవుని మహిమను చాటిన క్రైస్తవ మహిళలు గత వారం రోజులుగా యువత,చిన్న పిల్లలు క్రిస్టమస్ క్యారల్స్ లో పాల్గొన్నారు. క్రీస్తు జన్మనుద్దేశించిన నాటికలు,క్రిస్టమస్ పాటలు,చిన్న పిల్లల నృత్యాలు ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. నేడు ఉదయం 9 :00గంటల నుంచి 12 గంటల వరకు ఎమ్.బి చర్చలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నట్లు చర్చ్‌చైర్మన్ పి.సంపత్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

**-రద్దిగా మారిన మార్కెట్లు:**

క్రిస్మస్ పండుగ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని మార్కెట్లో వారం రోజులుగా సందడిమొదలైంది. వివిధ ఆకృతుల్లో లభిస్తున్న ఆకర్శణీయమైన నక్షత్రాలు (స్టార్స్),రంగు రంగులక్రిస్మస్ ట్రీ లు,శాంతాక్లాజ్ బొమ్మలతో పాటు కొత్తదుస్తులు,అలంకరణ సామాగ్రిని కొనుగోలు చేసి ఇంటి ముందు అలంకరించే నక్షత్రాల కొనుగోళ్లతోవ్యాపారం సముదాయాలు సందడిగా మారాయి. మార్మోగుతున్న క్రీస్తు సందేశం:వాడ వాడలా సెమీ క్రిస్మస్,ఐక్య క్రిస్మస్,యూత్‌క్రిస్మస్ పేరిట వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల జరిగిన ప్రార్ధనల్లోమత బోధకులు ఏసు క్రీస్తు దివ్య సందేశాన్ని వివరించారు. సత్యం,శాంతి,త్యాగం,ప్రేమ,కరుణ,దయ అనే సందేశంతో ఏసుక్రీస్తు ఈ లోకానికిసరికొత్త మార్గం చూపారని,లోకరక్షకుడిగా కీర్తించేక్రీస్తు జననం ప్రపంచానికే పర్వదినమని వక్తలుతెలుపుతున్నారు.

# తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలి

**మంత్రుల ఇండ్లను ముట్టడిస్తాం**
**బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ డిమాండ్**

**కొల్లాపూర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రంలో విద్యార్థుల వీధుల బకాయిల గురించిగవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశ% బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విద్యార్థుల చదువులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని అన్నారు అనేక కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల చదువుపై సమీక్షలు జరపకపోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకపోవడం సిగ్గుచేటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నప్పటికీ విడుదల చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం విద్యారంగంపై చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పూర్తిస్థాయిలో రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వానికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై ఉండకపోవడం బాధాకరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిస్తామని అదేవిధంగా ప్రజాప్రతినిధులు కూడా ముట్టడిస్తామని వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఉన్నత చదువుకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రుల ఇల్లు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల నాయకులు శివ పరమేష్ భాస్కర్ అంజి బాబు మహేష్ అభిలాష్ రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.

